# జీవితాన్ని సుసంపన్నం చేసే గొప్ప బంధం - స్నేహం !

## (30 జూలై “”అంతర్జాతీయ స్నేహ దినోత్సవం” సందర్భంగా)

స్నేహం చేయని మనిషి ఉండడు. స్నేహితులు లేని తనువు ఉండదు. ప్రతి వ్యక్తి జీవితంలో స్నేహానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉంటుంది. స్నేహితుల హస్తాలు నిస్వార్థ నేస్తాలు. బంధువులతో లేని ఓ అపురూపమైన అనుబంధం స్నేహితులతో ఉంటుంది. కొన్ని సమయాల్లో కుటుంబ సభ్యులతో పంచుకోలేని విషయాలను సహితం స్నేహితులతో పంచుకుంటాం. మనకు స్నేహితులు అనేకులు ఉండవచ్చు కాని ప్రాణ మిత్రులు కొద్ది మంది మాత్రమే ఉంటారు. ప్రాణ స్నేహితులతో మనం అన్ని విషయాలను దాపరికం లేకుండా పంచుకుంటాం. స్నేహం అంటే ఓ త్యాగం, ఆపదలో అభయ హస్తం, కష్టాల్లో ఓ శీతల నేస్తం, ఆపదలో సాంత్వన చేకూర్చే మహా వృక్షం. ప్రాణ స్నేహితులకు ప్రత్యామ్నాయం ఉండదు. మనసుకు ప్రశాంతత, శరీరానికి ఉపశమనం కలిగిస్తుంది స్నేహ హస్తం. సహానుభూతికి ఓ చక్కని ఉదాహరణ స్నేహం. పరస్పర గౌరవానికి, త్యాగానికి చిరునామా ఫ్రెండ్‌షిప్. సన్నిహిత మిత్రుడు అంటే ఓ మహా నమ్మకం. స్నేహానికి వయోభేదం లేదు. చంటి వాడి నుంచి పండు ముసలి వరకు అందరికీ స్నేహితులు ఉంటారు, వద్దన్నా ఆనందాలను వడ్డిస్తూ ఉంటారు.

### అంతర్జాతీయ స్నేహ దినోత్సవం-2025 ఇతివృత్తం :

స్నేహం విలువను తెలుసుకోవడం, మంచి స్నేహితులతో సంబంధాలు కొనసాగించడం, అపార్థాలను నివృత్తి చేసుకొని స్నేహాన్ని కొనసాగించడం, బేధాభిప్రాయాలను దూరం చేసుకోవడం, పౌర సమాజంలో శాంతి పందిరి వేయడానికి అనుకూలమైన అనువైన సందర్భంగా ప్రతి ఏట 30 జూలై రోజున “అంతర్జాతీయ స్నేహ దినోత్సవం ( ఇంటర్నేషనల్ ఫ్రెండ్‌షిప్ డే)” పాటించాలని 2011 నుంచి ఐరాస తీర్మానం చేయడం, ప్రతి ఏట పాటించడం కొనసాగుతున్నది.

2025 అంతర్జాతీయ స్నేహ దినం ఇతివృత్తంగా “స్నేహం : శాంతి, సంఘీభావం, సంస్కృతుల మధ్య అవగాహనలను పెంపొందించే వారధి” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది. వివిధ దేశాలు, జాతులు, మతాలు, కులాలు, అసమానతలను మరిచి అందరం స్నేహ బంధంతో ఏకం కావడమే లక్ష్యంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటాం. స్నేహ బందం పరమ పవిత్రమైనది. నిజమైన స్నేహితుల మధ్య విడదీయరాని ప్రేమ అనే అభేద్య బంధం పెనవేసుకొని ఉంటుంది. మంచి స్నేహితులు కొన్ని విషయాల్లో విభేదించినా, సదా ఒక్కటిగానే ఉంటారు.

### స్నేహితులతో కొత్త ప్రపంచం పరిచయం :

చిన్ననాడే స్నేహం అనే బంధం మొలకెత్తుతుంది. అమ్మనాన్న తర్వాత మన సంక్షేమాన్ని, శ్రేయస్సును నిస్వార్థంగా తలుస్తూ మన వెంట నడిచే వ్యక్తులు మన ప్రాణ మిత్రులు మాత్రమే. బడికి వెళ్లడంతో మనకు నూతన స్నేహితులు పుడతారు. వారితోనే మన దినచర్య ముడిపడి ఉంటుంది. చదవడం, ఆడడం, పాడడం, మాట్లాడు కోవడం, సరదాగా తిరగడం లాంటివి మన ప్రాణ స్నేహితులతోనే ముడిపడి ఉంటాయి. ఒకే కంచంలో తిని ఒకే మంచంలో పడుకునే స్థాయికి స్నేహం ఎదుగుతుంది. తరగతులు పెరిగిన కొద్దీ తరగతులు మారుతూ, కొత్త మిత్రులు వచ్చి చేరతారు. పాత మిత్రుల స్నేహం కొనసాగుతూనే ఉంటుంది.

స్నేహితులు పెరిగిన కొద్దీ బయటి ప్రపంచం కొత్తగా కనిపిస్తుంది. అందరి సంస్కృతీ వారసత్వాలు అర్థం అవుతాయి. మన జీవితానికి లక్ష్యాలను కూడా మిత్రులు నిర్ణయించుకునే స్థాయి కూడా వస్తుంది.

అంతర్జాతీయ స్నేహ దినం వేదికగా పాత మిత్రులను కలవడం, కొత్త మిత్రులతో సరదాగా గడపడం, ఆపాత మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్స్ పంచుకోవడం, తమ తమ అనుభవాలను పంచుకోవడం, స్నేహితుల కష్టాలను తెలుసుకొని సహాయం చేయడం, సామాజిక మాధ్యమాల్లో స్నేహ బంధాల విలువను వివరించడం, పాత స్నేహితులతో ఉన్న ఫోటోలను పంచుకోవడం, హాపీ ఫ్రెండ్‌షిప్ డే శుభాకాంక్షలు చెప్పుకోవడం లాంటి కార్యక్రమాలను నిర్వహించుకోవచ్చు.

-డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# భారత్ వంటి బాధ్యతాయుతమైన దేశం ఆశించే పరిణతి, వ్యూహాత్మక వివేకాన్ని మన సైనిక నాయకత్వం ప్రదర్శించింది: రక్షణ మంత్రి

న్యూఢిల్లీ, జులై 29:“ఆపరేషన్ సిందూర్ లక్ష్యం సరిహద్దు దాటి వెళ్లడం, భూభాగాన్ని ఆక్రమించడం కాదు. పాకిస్థాన్ సంవత్సరాలుగా పెంచి పోషించిన ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం, సీమాంతర దాడుల్లో తమ ప్రియమైనవారిని కోల్పోయిన అమాయక కుటుంబాలకు న్యాయం అందించడమే ప్రధాన ఉద్దేశం” అని రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు లోక్‌సభలో స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం యాదృచ్ఛిక ఉన్మాదం కాదని, దాని వెనుక “ప్రణాళికాబద్ధమైన వ్యూహం, మూర్ఖత్వ అసహనం” ఉన్నాయని ఆయన అభివర్ణించారు, ఉగ్రవాదం రూపంలో ప్రచ్ఛన్న యుద్ధం చేసిన పాకిస్థాన్ ను శిక్షించడమే ఆపరేషన్ సిందూర్ మొత్తం రాజకీయ, సైనిక లక్ష్యమని ఆయన తేల్చి చెప్పారు.

ఆపరేషన్ సిందూర్ లో భారత్ తన సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడమే కాకుండా, తన జాతీయ సంకల్పం, నైతికత, రాజకీయ చతురతను కూడా ప్రదర్శించిందని, ఏ ఉగ్రవాద దాడికైనా న్యూఢిల్లీ నిర్ణయాత్మకమైన, స్పష్టమైన సమాధానం ఇస్తుందని రక్షణ మంత్రి ఉద్ఘాటించారు. ఉగ్రవాదానికి ఆశ్రయం, మద్దతు ఇచ్చే వారిని వదిలిపెట్టేది లేదన్నారు. ఎలాంటి అణ్వస్త్ర బెదిరింపులకు, ఇతర ఒత్తిళ్లకు భారత్ తలొగ్గబోదని స్పష్టం చేశారు.

2025 ఏప్రిల్ 22న ఒక నేపాలీ పౌరుడితో సహా 25 మంది అమాయకులను వారి మతం ప్రాతిపదికన హతమార్చిన పహల్గామ్ ఉగ్రవాద దాడిని అమానవీయతకు అత్యంత దుర్మార్గమైన ఉదాహరణగా రాజ్ నాథ్ సింగ్ అభివర్ణించారు. దాడి జరిగిన వెంటనే ప్రధాని మోదీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారని, విచక్షణ, వ్యూహాత్మక అవగాహన, ప్రాంతీయ భద్రతా పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాత్మక చర్యలు తీసుకునే స్వేచ్ఛను సాయుధ దళాలకు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు.

''2025 మే 6,7 తేదీలలో భారత సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్ ను ప్రారంభించాయి. ఇది కేవలం సైనిక చర్య మాత్రమే కాదు. భారతదేశ సార్వభౌమత్వం, దాని గుర్తింపు, దేశ ప్రజల పట్ల ప్రభుత్వ బాధ్యతనూ, అలాగే ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన విధానాన్నీ సమర్థవంతంగా, నిర్ణయాత్మకంగా ప్రదర్శించిన చర్య. మన సైనిక నాయకత్వం తన పరిణతిని మాత్రమే కాకుండా, భారత్ వంటి బాధ్యతాయుతమైన దేశం ఆశించే వ్యూహాత్మక విచక్షణను కూడా ప్రదర్శించింది” అని శ్రీ రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

ప్రతి కోణాన్ని లోతుగా అధ్యయనం చేసిన తర్వాతే సాయుధ దళాలు ఆపరేషన్ సిందూర్ ను చేపట్టాయని రక్షణ మంత్రి పేర్కొన్నారు. “ పలు అవకాశాలను పరిశీలించిన మీదట ఉగ్రవాదులను, వారి స్థావరాలను మాత్రమే ధ్వంసం చేసే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. పాకిస్థాన్ లోని సాధారణ పౌరులకు ఎలాంటి హాని జరగకుండా ఉండే మార్గాన్ని ఎంచుకున్నారు. ఒక అంచనా ప్రకారం, పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) లోని తొమ్మిది ఉగ్రవాద మౌలిక స్థావరాలపై మన దళాలు అత్యంత సమన్వయంతో జరిపిన దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు, వారి శిక్షకులు, నిర్వాహకులు, సహచరులు మరణించారు. ఉగ్రవాదుల్లో ఎక్కువ మంది జైషే మహ్మద్, లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి సంస్థలకు చెందినవారు. వీటికి పాక్ సైన్యం, ఐఎస్ఐల బహిరంగ మద్దతు ఉంది. మా చర్య పూర్తిగా ఆత్మరక్షణ కోసమే. ఇది రెచ్చగొట్టేది కాదు, విస్తరణవాదం కూడా కాదు” అని అని రక్షణ మంత్రి వివరించారు.

మే 10, 2025 న, పాకిస్థాన్ భారతదేశంపై క్షిపణులు, డ్రోన్లు, రాకెట్లు, ఇతర దీర్ఘశ్రేణి ఆయుధాలను ప్రయోగించిందని, ఎలక్ట్రానిక్ యుద్ధానికి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, భారత వైమానిక దళ స్థావరాలు, భారత సైన్యానికి చెందిన మందుగుండు డిపోలు, విమానాశ్రయాలు సైనిక కంటోన్మెంట్లను లక్ష్యంగా చేసుకుందని రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. అయితే భారత గగనతల రక్షణ వ్యవస్థ, కౌంటర్ డ్రోన్ వ్యవస్థ, ఎలక్ట్రానిక్ పరికరాలు పాక్ దాడిని పూర్తిగా భగ్నం చేశాయని ఇందులో ఎస్-400, ఆకాశ్ మిసైల్ సిస్టమ్, ఎయిర్ డిఫెన్స్ గన్ ల సామర్థ్యం స్పష్టంగా కనిపించిందని ఆయన పేర్కొన్నారు.

“మన భద్రతా వ్యవస్థ అత్యంత పటిష్టంగా ఉంది. ప్రతి దాడిని తిప్పికొట్టాం. భారత లో ఏ ఒక్క లక్ష్యాన్నీ పాక్ దెబ్బ కొట్టలేకపోయింది. ముఖ్యమైన ఆస్తులకు నష్టం జరగలేదు” అని చెబుతూ, సైనికుల ధైర్యసాహసాలు, దృఢ సంకల్పాన్ని రక్షణ మంత్రి కొనియాడారు.

పాక్ దాడిపై భారత్ స్పందించిన తీరు సాహసోపేతంగా, దృఢంగా, సమర్థవంతంగా ఉందని రక్షణ మంత్రి అభివర్ణించారు. “భారత వైమానిక దళం పశ్చిమ ఫ్రంట్ లోని పాక్ వైమానిక స్థావరాలు, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లు, సైనిక మౌలిక సదుపాయాలు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ ను లక్ష్యంగా చేసుకుంది. మన ప్రతీకార దాడి వేగంగా, నిష్పక్షికంగా, కచ్చితత్వంతో జరిగింది” అని అన్నారు.

ఉగ్రవాదులకు మద్దతిస్తూ భారత్ పై నిరంతరం దాడికి ప్రయత్నించే వారిని మాత్రమే భారత సాయుధ దళాలు లక్ష్యంగా చేసుకున్నాయని రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. యుద్ధం చేయడం కాకుండా బలప్రయోగం ద్వారా ప్రత్యర్థిని తప్పనిసరిగా తలవంచేలా చేయడమే తమ లక్ష్యమని, ఈ ఆపరేషన్ లో భారత సైన్యానికి ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని స్పష్టం చేశారు.

మే 10వ తేదీ ఉదయం భారత వైమానిక దళం పాక్ లోని అనేక వైమానిక స్థావరాలపై తీవ్ర దాడులు జరిపిన తరువాత పాకిస్థాన్ ఓటమిని అంగీకరించి, దాడుల విరమణకు ముందుకొచ్చిందని రక్షణ మంత్రి సభకు తెలియజేశారు. దీనితో ఆపరేషన్ ను తాత్కాలికంగా మాత్రమే నిలిపివేశామని, కానీ భవిష్యత్తులో పాక్ వైపు నుంచి ఏదైనా దుస్సాహసం జరిగితే, అది ఆపరేషన్ పునఃప్రారంభానికి దారితీస్తుందనే హెచ్చరికతో భారత్ ప్రతిపాదనను అంగీకరించిందని ఆయన చెప్పారు. భారత వైమానిక దళం దాడులు, నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం నుంచి బలమైన ప్రతిఘటన, నౌకాదళ దాడుల భయం పాకిస్థాన్ ను లొంగిపోయేలా చేశాయని, ఈ ఓటమి పాకిస్థాన్ కు కేవలం వైఫల్యం మాత్రమే కాదని, సైనిక బలం, నైతిక స్థైర్యాన్ని కూడా ఆ దేశం కోల్పోయిందని ఆయన అన్నారు.

మే 10న పాకిస్థాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంఓ) భారత డీజీఎంఓ ను సంప్రదించి సైనిక చర్యలను ఆపాలని అభ్యర్థించారని, అనంతరం మే 12న ఇరు దేశాల డీజీఎంఓల మధ్య జరిగిన అధికారిక చర్చల ఫలితంగా రెండు దేశాలు ఆపరేషన్లను నిలిపివేయాలని నిర్ణయించుకున్నాయని ఆయన చెప్పారు. ఆపరేషన్ అనంతరం తాను సరిహద్దు ప్రాంతాలను సందర్శించి సైనికులను కలిశానని, వారిలో అచంచల సంకల్పాన్ని చూశానని తెలిపారు. “మన జవాన్లు కేవలం సరిహద్దులను కాపాడడమే కాదు, దేశ ఆత్మ గౌరవాన్ని కూడా రక్షిస్తున్నారు” అని అన్నారు.

ఆపరేషన్ సిందూర్‌ను త్రివిధ దళాల సమన్వయానికి అత్యుత్తమ ఉదాహరణగా రక్షణమంత్రి పేర్కొన్నారు. భారత వైమానిక దళం ఆకాశం నుంచి దాడి చేయగా, భారత సైన్యం నియంత్రణ రేఖ వద్ద దృఢంగా నిలబడి ప్రతి చర్యకూ దీటుగా బదులిచ్చిందని, మరోవైపు భారత నావికాదళం ఉత్తర అరేబియా సముద్రంలో తన మోహరింపును బలోపేతం చేసిందని రక్షణ మంత్రి పేర్కొన్నారు. సముద్రం నుంచి భూమి వరకు వారి ప్రతి ముఖ్యమైన స్థావరంపై దాడి చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు భారత నౌకాదళం పాకిస్థాన్ కు స్పష్టమైన సందేశం ఇచ్చిందని ఆయన అన్నారు.

ఒత్తిడితోనే ఆపరేషన్ ను నిలిపివేశారన్న వాదనలను తోసిపుచ్చిన రాజ్ నాథ్ సింగ్ అవి నిరాధారమైనవని, అవాస్తవమని పేర్కొన్నారు. రాజకీయ, సైనిక లక్ష్యాలన్నీ పూర్తిగా సాధించడంతో భారత్ ఈ చర్యను నిలిపివేసిందని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ను నిలిపి వేశాం తప్ప ముగియలేదని, పాకిస్థాన్ మళ్లీ ఏదైనా దుర్మార్గపు చర్యకు పాల్పడితే మరింత తీవ్రమైన, నిర్ణయాత్మక చర్యకు సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు.

ప్రధాని మోదీ నాయకత్వంలో ఉగ్రవాదాన్ని భారత్ ఎంతమాత్రం ఉపేక్షించదని, తక్షణం ప్రతిస్పందిస్తుందని, ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రక్షణ మంత్రి స్పష్టం చేశారు.

పాకిస్థాన్ తో సహా పొరుగు దేశాలతో సుహృద్భావ, సహకార సంబంధాల కోసం భారతదేశం ఎప్పుడూ కృషి చేస్తోందని, కానీ దాని శాంతి ప్రయత్నాలను అమాయకత్వమనుకున్నారని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. 2016లో సర్జికల్ స్ట్రైక్స్, 2019లో బాలాకోట్ వైమానిక దాడులు, 2025లో ఆపరేషన్ సిందూర్ ద్వారా శాంతి కోసం భారత ప్రభుత్వం మరో మార్గాన్ని అనుసరించిందని, ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగలేవన్నది భారత్ స్పష్టమైన వైఖరని ఆయన అన్నారు. “నాగరిక, ప్రజాస్వామ్య దేశాల మధ్య చర్చలు జరుగుతాయి. కానీ, కనీస ప్రజాస్వామ్యం కూడా లేని, కేవలం మతోన్మాదం, ఉగ్రవాదం, భారత్ పై ద్వేషం మాత్రమే ఉన్న దేశంతో చర్చలు జరగవు” అని స్పష్టం చేశారు.

పాకిస్థాన్ ప్రపంచ ఉగ్రవాదానికి నర్సరీ అని, ఆ ముప్పును తమ ప్రభుత్వ విధానానికి ప్రాతిపదికగా మార్చుకుందని రక్షణ మంత్రి సభకు తెలియజేశారు. చనిపోయిన ఉగ్రవాదుల అంత్యక్రియలను పాకిస్థాన్ నిర్వహించిందని, దీనికి సైనికాధికారులు హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు. సరిహద్దుల్లో సైనికులతో పోరాడే ధైర్యాన్ని పాక్ కూడగట్టుకోలేకపోతోందని, అందుకే అమాయక పౌరులు, పిల్లలు, యాత్రికులను ఉగ్రవాదానికి గురి చేస్తోందన్నారు. పాక్ సైన్యం, ఐఎస్ఐ ఉగ్రవాదాన్ని ప్రచ్ఛన్న యుద్ధ సాధనాలుగా వాడుకుంటున్నాయని, భారత్ ను అస్థిరపరచాలని కలలు కంటున్నాయని ఆరోపించారు. భారత్ ను వేయి ముక్కలు చేయాలని కలలు కనే వారు ఇది ప్రధాని మోదీ నేతృత్వంలోని నవభారతమని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎంతవరకైనా వెళ్లగలమన్న విషయాన్ని మరచిపోకూడదని అన్నారు.

భారతదేశం ఏ ఒక్క అంగుళం భూమిని కూడా ఆక్రమించబోదని, పరిమాణం, బలం, అధికారం, అభివృద్ధిలో ఎక్కడా సాటి రాని పాకిస్థాన్ వంటి దేశంతో పోటీ పడే ఉద్దేశం భారత్ కు ఎంతమాత్రం లేదని రాజ్ నాథ్ సింగ్ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదంపై సమర్థవంతమైన చర్యలు తీసుకోవడమే భారత్ విధానమని, అంతర్జాతీయ ముప్పునకు మద్దతు ఇవ్వడం వల్లే పాక్ పై వ్యతిరేకత వ్యక్తమవుతోందని ఆయన అన్నారు.

పాకిస్థాన్ తో భారత్ ఘర్షణ సరిహద్దు వివాదం కాదని, నాగరికత - అనాగరికత మధ్య అని రక్షణ మంత్రి వ్యాఖ్యానించారు. తమ సైనికులు యుద్ధభూమిలో భారత్ ను ఓడించలేరన్న వాస్తవం పాక్ నేతలకు తెలుసునని, అందుకే ప్రపంచం ముందు తమను తాము అమాయకులుగా చిత్రీకరించుకుంటూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్నారని ఆయన అన్నారు. ప్రపంచ దేశాలు పాటించదలచిన నాగరిక ప్రవర్తనా నియమాలకు పూర్తి విరుద్ధంగా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఒక సాధనంగా ఉపయోగించిందని అన్నారు.

ఉగ్రవాదంపై భారత్ పోరాటం సరిహద్దుల్లోనే కాకుండా సైద్ధాంతిక ప్రాతిపదికన జరుగుతోందని రాజ్ నాథ్ సింగ్ సభకు తెలిపారు. ఉగ్రవాదాన్ని ఎంత మాత్రం ఉపేక్షించని భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని, ఆపరేషన్ సిందూర్ ను ప్రపంచ వేదికలపై ప్రదర్శించిన ప్రతినిధులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయ పార్టీలు తమ సిద్ధాంతాలు, విభేదాలను పక్కన పెట్టి దేశానికి, సైనికులకు, ప్రభుత్వానికి సంఘీభావం తెలపడాన్ని గుర్తించామని ఆయన తెలిపారు.

దేశ సమైక్యత, సమగ్రత, భద్రత కోసం అవసరమైన ప్రతి చర్యా తీసుకోవడానికి ప్రభుత్వం, సాయుధ దళాలు, ప్రజాస్వామ్య సంస్థలు కట్టుబడి ఉన్నాయని రక్షణ మంత్రి సభకు, దేశ ప్రజలకు హామీ ఇచ్చారు.

## తిరుమలలో ఏనుగుల కలకలం..

తిరుపతి, జులై 29:ఏపీలోని తిరుమల తిరుపతి దేవస్థానికి నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ క్రమంలో ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తిరుమల కొండకు చేరుకుని.. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. అయితే.. తిరుమల ఘాట్ రోడ్డులో, అలిపిరి మెట్టు మార్గంలో ఏనుగుల సంచారం భక్తులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ తరుణంలో తాజాగా శ్రీవారి మెట్టు మార్గంలో ఏనుగుల సంచారం తీవ్ర కలకలం రేపింది. పంట పొలాలను గజరాజులు ధ్వంసం చేశాయి.చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురం నుండి తిరుమలకు వెళ్ళు శ్రీవారిమెట్టు మార్గంలో అర్ధరాత్రి సమయంలో ఏనుగులు కలకలం సృష్టించాయి. పంపుహౌస్ దగ్గర రాత్రి 15-17 ఏనుగుల గుంపును డ్రోన్ కెమెరాతో గుర్తించారు. డ్రోన్ కెమెరా సమీపంలో గజరాజులు పంట పొలాలు ధ్వంసం చేశాయి. శ్రీ వినాయకస్వామి చెక్ పాయింట్ దగ్గర అధికారులు గంటపాటు భక్తులను నిలిపివేశారు. అటవీ, టీటీడీ ఫారెస్ట్, విజిలెన్స్ అధికారుల సమన్వయంతో ఏనుగులను అడవిలోకి తరలించే ప్రయత్నాలు చేశారు.మెట్టుమార్గంలోని పంప్ హౌస్ వద్ద ఏనుగుల గుంపును డ్రోన్ కెమెరాతో అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో చెట్టు కొమ్మలు తగలడంతో డ్రోన్ కెమెరా కింద పడిపోవడంతో అవి ఏ వైపుగా వెళుతున్నాయో గుర్తించలేకపోయారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న మూడు విభాగాల అధికారులు శ్రీ వినాయక స్వామి చెక్ పాయింట్ వద్ద భక్తులను సుమారు గంటపాటు నిలిపివేశారు.

## గూడ్స్ రైలుపై తెగిపడ్డ హైటెన్షన్ విద్యుత్ తీగ.. తప్పిన ప్రమాదం

### -మృతి చెందిన వానరం

పెద్దపల్లి రూరల్, జులై 29: పెద్దపల్లి లో విద్యుత్ హైటెన్షన్ వైర్ తెగిపడి పెద్ద ప్రమాదమే తప్పింది. పెద్దపల్లి రైల్వే స్టేషన్ లో ఆగి ఉన్న గూడ్స్ రైలు పై రైళ్ల రాకపోకలకు సరఫరా అయ్యే విద్యుత్ హై టెన్షన్ వైరుతెగిపడిన సంఘటన మంగళ వారం జరిగింది. రైల్వే స్టేషన్ లో 3వ ప్లాట్ ఫాంపై బొగ్గుతో వెళుతున్న గూడ్స్ రైలు నిలిపి ఉంది.

ఒక్కసారిగా హైటెన్షన్ వైరు తెగి నిలిచి గూడ్స్ పై పడడంతో బొగ్గులో నుండి నిప్పు రవ్వలు వెలువడ్డాయి. తెగిపడ్డ విద్యుత్ తీగ గూడ్స్ బోగిపై పడి వానరం షాక్ కు గురై మృతి చెందింది.

ఈ ఘటన చోటుచేసు కోవడంతో అక్కడనున్న ప్రయాణీకులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు.ఇది గమనించిన రైల్వే అధికారులు హుటాహుటిన 3వ ప్లాట్ ఫాం విద్యుత్ వైర్ల ద్వారా సరఫరాను నిలిపివేశారు. వెంటనే తిరిగి మరమ్మతులు చేపట్టి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు.

# చిన్న మార్పులతో పెద్ద విజయాలు : మాధవ్



కర్నూలు, జులై 29: చిన్న సమస్యలే పెద్ద యుద్ధానికి దారి తీస్తాయని, అదేవిధంగా చిన్న మార్పులతో పెద్ద విజయాలు సాధిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్.మాధవ్ అన్నారు. కర్నూలు జిల్లా పర్యటన లో ఆయన పాల్గొన్నారు. నగరంలోని స్టేడియం వద్ద వాకర్స్ తో ఛాయ్ పే చర్చ నిర్వహించారు. స్థానికులు మాధవ్ తో కలిసి టీ తాగుతూ అనేక సమస్యలు ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో దేశంలోని అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. బీజేపీ బలోపేతానికి చిన్న చిన్న మార్పులతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నామని మాధవ్ తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ని బలోపేతం చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆదోని బీజేపీ ఎమ్మెల్యే పార్థసారథి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం కర్నూల్ నగరంలోని ఏ క్యాంపులో గల ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడి నుంచి ఆయన కర్నూలు మున్సిపల్ గ్రౌండ్ కు చేరుకున్నారు. అక్కడ నేతలు, కార్యకర్తలు ఆయనను సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం అక్కడి నుంచి బీజేపీ కార్యకర్తలు నేతలతో కలిసి ర్యాలీగా స్థానిక మౌర్య ఇన్ కు చేరుకున్నారు. అనంతరం పరిణయ హాల్లో బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

# నది వైపు వెళ్లొద్దు.. ఎస్ఐ హనుమంతరెడ్డి

### -తుంగభద్ర వరద నీటిలో మునిగిన మునిగిన పంట పొలాలు
### -ముంపునకు గురైన120 ఎకరాల వరి పంట
### -వరద నీటిలో మునిగిన 20 విద్యుత్ వ్యవసాయ మోటర్లు

అమరావతి, జులై 29: కర్ణాటక ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా హోస్పేట్ డ్యామ్ నుండి తుంగభద్ర నది కి వదిలిన వరద నీటిలో కోసిగి మండలంలోని నదీ తీర గ్రామమైన కడదొడ్డి గ్రామానికి సంబంధించిన 120ఎకరాల మేర వరి పంటలు, నారుమడులు, వరద నీటిలో మునిగిపోయినట్లు బాధిత రైతులు తెలిపారు. కడదొడ్డి గ్రామానికి చెందిన బొంపల్లి ఊసేని, ఎల్లయ్య, నాగేష్, కాడయ్య, హనుమంతు, తిక్కయ్య, అదెప్పలకు సంబంధించిన వరిమడులు, నారుమడులు వరద నీటిలో మునిగినట్లు తెలిపారు.

హోస్పెట్ డ్యామ్ నుండి 27గేట్లు ఎత్తి నదిలోకి 1లక్ష, 26 వేల క్యూసెక్కుల వరద నీటిని నదిలోకి వదిలిన విషయం అందరికి తెలిసిందే. దీంతో కోసిగి మండలంలోని కడదొడ్డిలో పంటపొలాలు మునగడమే కాకుండా, కడదొడ్డి నుండి కౌతాళం మండలం వల్లూరు గ్రామానికి వెళ్లే రహదారి పైకి కూడా వరదనీరు రావడంతో రాకపోకలు బంద్ కావడం జరిగింది. అధికారులు పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.



తుంగభద్ర నదితీరా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

కోసిగి మండలం లో ని తుంగభద్ర నదితీరా గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఎప్పటికప్పుడు తుంగభద్ర నదిలో వరద నీటి పరిస్థితులను తెలుసుకుంటూ గ్రామాల్లో దండోరా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని గ్రామ విఆర్వో లకు తహశీల్దార్ వేణుగోపాల్ సూచించారు. కోసిగిలో తుంగభద్ర పై ఉన్న ఆర్డిఎస్ ఆనకట్ట వద్ద వరద నీటి ఉధృతిని ఆయన సోమవారం నాడు పరిశీలించారు. డ్యామ్ నుండి 90 వేల క్యూసెక్కుల నీటిని నదికి వదిలినట్లు నదిలో మరింత వరద నీటి మట్టం పెరిగే అవకాశము ఉందని , కోసిగి, మండలం కు సంబంధించి నది తీరా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ నది వైపునకు వెళ్లకుండా ఉండాలని తెలియ జేశారు.ఇందులో ఎస్పై హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన పనులు వేగంగా పూర్తి చేయాలి: పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్.

-కేజీబీవీ విద్యార్థులకు ఎంఎస్ వర్డ్, ఎక్సెల్ నేర్పాలి.
-హత్నూర కేజీబీవీ పాఠశాలలో కలెక్టర్ రాత్రి నిద్ర
-విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేసిన కలెక్టర్.
-హత్నూర ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తాసిల్దార్ లతో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష.
-రెవెన్యూ అధికారులు వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్ లో నమోదు చేయాలి.
-పెన్షన్ దారులకు బయోమెట్రిక్ విధానం పై కలెక్టర్ ఆరా!.

సంగారెడ్డి జూలై 28(నేటి నిజం ప్రతినిధి)హత్నూర కేజీబీవీ పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.

సోమవారం రాత్రి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య, హత్నూర కేజీబీవీ



పాఠశాలలో రాత్రి నిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... పాఠశాలలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు .

పాఠశాలలో అన్ని తరగతులు డిజిటల్ విధానంలో ప్రణాళిక ప్రకారం బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు భవిష్యత్తులో విద్యార్థులు కాంపిటేటివ్ పరీక్షలు ఐఐటి నీటి ఎంసెట్ ఇలాంటి పరీక్షలకు సిద్ధపడేలా ప్రోత్సహించాలన్నారు. కేజీబీవీ విద్యార్థులకు కంప్యూటర్ కు సంబంధించిన ఎమ్మెస్ వర్డ్ ఎక్సెల్ లను నేర్పించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు.

కలెక్టర్ విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను , డైనింగ్ హాల్ను కిచెన్ షెడ్డును , స్టోర్ రూమ్ ను డిజిటల్ తరగతి గదులను కలెక్టర్ పరిశీలించారు. స్టడీ అవర్లో విద్యార్థులతో మాట్లాడారు . వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు మౌలిక వసతుల మెరుగు కోసం సి ఎస్ ఆర్ ఫండ్ ద్వారా పాఠశాలలో మౌలిక వసతుల మెరుగు కోసం రూ 19.5లక్షల నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం రుచికరమైన భోజనం ప్రతిరోజు అందించాలని సిబ్బందికి సూచించారు. వర్షాకాలంలో విద్యార్థులు అనారోగ్యాల బారిన పడకుండా అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. పాఠశాల పరిసరాల లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని విద్యార్థులకు నాణ్యమైన విద్య తోపాటు, రుచికరమైన భోజనం అందించాలని ఇప్పటినుండి విద్యార్థులకు భవిష్యత్తుపై భవిష్యత్తులో చదివే వివిధ కోర్సులపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్, ఇతర అధికారులు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం కలెక్టర్ ప్రావిణ్య, జడ్పీ డిప్యూటీ సీఈవో స్వప్న, తాసిల్దార్ షేక్ పర్వీన్, ఎంపీడీవో తదితర అధికారులు కేజీబీ పాఠశాలలో రాత్రి విద్యార్థులతో కలిసి నిద్రించారు.

ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై కలెక్టర్ సమీక్ష:

హత్నూర మండల పర్యటనలో భాగంగా కలెక్టర్ పి. ప్రావిణ్య మొదటగా ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఎంపీడీవో, తాసిల్దార్ షేక్ పర్వీన్, జెడ్పి డిప్యూటీ సీఈవో స్వప్న లతో మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్ష జరిపారు. మండలానికి 596 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా ఇప్పటివరకు 582 మందికి ప్రొసిడింగ్స్ అందజేసినట్లు అధికారులు కలెక్టర్ తెలిపారు. వీటిలో 232 ఇండ్ల నిర్మాణం పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులలో అర్హులైన వారికి స్త్రీ నిధి, ఎస్ హెచ్ జి గ్రూప్ లోన్లు విరివిగా అందించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో బిస్మెట్ స్థాయికి రాగానే లబ్ధిదారులకు మొదటి బిల్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కు సూచించారు. మంజూరైన లబ్ధిదారులందరూ ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా వారికి అవగాహన కల్పించాలని అధికారులకు మండలంలోని ఆదర్శ పాఠశాలలో అవసరం ఉన్నచోట మౌలిక వసతులను ఉపాధి హామీ పథకం ద్వారా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించిన దరఖాస్తులు వివరాలను తాసిల్దార్ని అడిగి తెలుసుకున్నారు.

రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించిన వివరాలను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని తహసిల్దార్ కు సూచించారు

ఈ కార్యక్రమంలో డిఇఓ వెంకటేశ్వర్లు, టీజీ ఈడబ్ల్యుఐడీసీ , శ్రీనివాస్ రెడ్డి , డిఈ రాజు, కెజిబివి ప్రత్యేక అధికారి విజయలక్ష్మి,, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు అవాస్తవం : కేంద్ర ప్రభుత్వ

న్యూ ఢిల్లీ జూలై 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కేరళ నర్సు నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దైందంటూ వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఖండించాయి. అవన్నీ అవాస్తవమని పేర్కొన్నాయి. నిమిష ప్రియ ఉరిశిక్ష రద్దు కాలేదని మంగళవారం వెల్లడించాయి.నిమిష ఉరిశిక్షను రద్దు చేస్తూ యెమెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందంటూ భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ మత ప్రబోధకుడు కాంతపురం ఏపీ అబూ బకర్ ముస్లియార్ కార్యాలయం సోమవారం రాత్రి ప్రకటించింది. అక్కడ జరిగిన ఉన్నత స్థాయి భేటీలో ఉరిశిక్షణ రద్దు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. దీనిపై భారత విదేశాంగ శాఖ వర్గాలు తాజాగా స్పందించాయి. నిమిష మరణశిక్ష రద్దు చేశారంటూ కొంత మంది వ్యక్తులు నుంచి వచ్చిన సమాచారం అవాస్తవమని వెల్లడించాయి. ఈ విషయంపై తమకు యెమెన్ నుంచి ఇప్పటి వరకూ ఎలాంటి అధికారిక సమాచారం రాలేదని పేర్కొన్నాయి. యెమెన్ జాతీయుడు మహద్ హత్యకేసులో నిమిష ప్రియకు మరణశిక్ష పడిన విషయం తెలిసిందే. మహద్తో కలిసి ఆమె వ్యాపారం చేసింది. అయితే ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె తన పాస్పోర్టు కోసం అడిగింది. కానీ పాస్పోర్టు ఇచ్చేందుకు మహద్ నిరాకరించడంతో అతడికి మత్తుమందు ఇచ్చి తీసుకునేందుకు నిమిష ప్రయత్నించింది. అయితే డోస్ ఎక్కువ కావడంతో మహద్ మరణించాడు. దాంతో యెమెన్ పోలీసులు నిమిషను హత్య కేసులో అరెస్ట్ చేశారు. ఆమె ముందుగా స్థానిక కోర్టు మరణశక్ష విధించింది. ఆ శిక్షను టాప్ కోర్టు సమర్థించింది. దాంతో ఈ నెల 16న నిమిషకు ఉరిశిక్ష అమలు చేయనున్నట్లు ప్రకటించారు. నిమిషకు శిక్ష తప్పించేందుకు చివరి నిమిషం వరకు ప్రయత్నించిన భారత ప్రభుత్వం.. ఇక తాను చేసేదేమీ లేదని చేతులెత్తేసింది. జూలై 16న అమలు చేయాల్సిన మరణశిక్ష చివరి నిమిషంలో వాయిదా పడింది.

# బీసీల సాంస్కృతిక ఉద్యమాన్ని బలోపేతం చేస్తాం

రాజ్యాధికారం కోసం బీసీ కవులు, కళాకారులు ఒక్కటి కావాలే
-తెలంగాణలో ఇక వచ్చేది బీసీల రాజ్యమే
-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడి




హైదరాబాద్ జూలై 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్); ప్రపంచ చరిత్రలో సాంస్కృతిక ఉద్యమం లేకుండా ఏ ఉద్యమం విజయవంతం కాలేదని, నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నుండి నేటి తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం వరకు కవులు కళాకారులు రచయితలు సాంస్కృతిక సేనగా ఏర్పడి ఉద్యమిస్తేనే ఉద్యమాలు విజయం సాధించాయని, ఇప్పుడు తెలంగాణలో జరిగే బీసీల రాజకీయ పోరాటానికి సాంస్కృతిక ఉద్యమం తోడు అయితే ఇక వచ్చేది బీసీల రాజ్యమేనని ఇది ఎవరు ఆపలేరని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు నేడు హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ కళాకారుల ఆత్మీయ కలయిక పేరుతో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు, ఈ ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రముఖ కవులు కళాకారులు తరలివచ్చి బిసి కల్చరల్ ఫోరం వేదికను ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ తో పాటు మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్ అనిల్, మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవులు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్రంలోని బీసీ కళాకారులు కవులు సామాజిక దోపిడీ అసమాన తలపై, అలాగే ప్రాంతీయ వివక్ష పై తమ కలం ద్వారా, గలం ద్వారా పోరాడారని దీనితో తెలంగాణలో సామాజిక రాజకీయ చైతన్యంతో పాటు ప్రత్యేక రాష్ట్ర సాధన కూడా జరిగిందని, ఇప్పుడు తెలంగాణలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై, అలాగే బీసీలకు రాజకీయ అధికారం కి కవులు కళాకారులు తమ కళాలను గలాలను ఓటు ఓటు చైతన్యంతో బీసీలను రాజకీయ చైతన్యంగా మార్చి రేపటి బీసీల రాజకీయ అధికారానికి బాటలు వేయాలని ఆయన పిలుపునిచ్చారు

# రాష్ట్రంలో వైసీపీ నాయకులపై ఏ కేసు పెట్టినా అది రాజ్యాంగం ప్రకారమే నడుస్తోంది

-వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ జగన్..

అమరావతి జూలై 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఏపీ రాజకీయాల్లో రెడ్ బుక్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేశ్ తీసుకొచ్చిన ఈ రెడ్బుక్.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంచలనంగా మారింది. రాష్ట్రంలో వైసీపీ నాయకులపై ఏ కేసు పెట్టినా అది రెడ్బుక్ రాజ్యాంగం ప్రకారమే నడుస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే వైసీపీ కూడా రెడ్బుక్కు అడ్వాన్స్డ్గా డిజిటల్ ఉద్యమానికి సిద్ధమైంది. కూటమి ప్రభుత్వం, కూటమి నాయకుల అండ కారణంగా ఏ అన్యాయం జరిగినా నాయకులు, కార్యకర్తలు ఫిర్యాదు చేసేందుకు ఒక యాప్ తెచ్చేందుకు సిద్ధమైంది. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పొలిటికల్ అడ్వైజరీ కమిటీ(పీఏసీ) సభ్యులతో మంగళవారం నాడు సమావేశమైన వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ జగన్.. ఈ మేరకు ఒక ప్రకటన చేశారు. త్వరలోనే ఒక యాప్ తీసుకొస్తున్నామని.. ప్రభుత్వ వేధింపులు, అన్యాయం జరిగితే వెంటనే ఆ యాప్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఏపీలో భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారని.. సీనియర్ నేతలను తప్పుడు కేసుల్లో ఇరికిస్తున్నారని అన్నారు. ఇదే సంప్రదాయం కొనసాగితే టీడీపీలో అందరూ జైలుకెళ్లాల్సిందేనని హెచ్చరించారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో పొలిటికల్ అడ్వైజరీ కమిటీ (పీఏసీ) సభ్యులతో మంగళవారం నాడు జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. మిథున్ రెడ్డి అరెస్టు బాధాకరమని అన్నారు. తమ కార్యకర్తలు, నాయకులపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ వేధింపులపై ఫిర్యాదుల కోసం పార్టీ తరపున త్వరలోనే యాప్ విడుదల చేస్తామని తెలిపారు. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా వెంటనే యాప్లో నమోదు చేయవచ్చని పేర్కొన్నారు. ఫలానా వ్యక్తి, ఫలానా అధికారి కారణంగా అన్యాయంగా ఇబ్బంది పడ్డానని ఆ యాప్లో ఫిర్యాదు చేసి, ఆధారాలు అప్లోడ్ చేస్తే సరిపోతుందని జగన్ తెలిపారు. ఆ ఫిర్యాదులన్నీ ఆటోమేటిగ్గా తమ డిజిటల్ సర్వర్లలోకి వచ్చేస్తుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలిస్తామని స్పష్టం చేశారు. అన్యాయానికి గురైన వారంతా ఈ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అప్లోడ్ చేసిన ఫిర్యాదులకు సంబంధించిన వీడియోలు, పత్రాలు పరిశీలించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జగన్ స్పష్టం చేశారు. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయమని అన్నారు. చంద్రబాబు ఏదైతే విత్తారో అదే చెట్టవుతుందని చెప్పారు. పార్టీ నిర్మాణ కార్యక్రమంలో పీఏసీ సభ్యులంతా భాగస్వాములు కావాలని వైఎస్ జగన్ కోరారు. పీఏసీ సభ్యులంతా క్రియాశీలకంగా వ్యవహరించాలని, ప్రతి కార్యక్రమంలో పాలు పంచుకోవాలని సూచించారు. పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ఇందుకోసం అందరూ ఐకమత్యంగా పనిచేయాలని తెలిపారు. అంతర్గతంగా ఉన్న చిన్న విభేదాలను రూపుమాపి అందర్నీ ఒక్క తాటిపైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. పార్టీని బలోపేతం చేసుకోవడానికి ఇదొక మంచి అవకాశం అని తెలిపారు. పార్టీ కోసం కష్టపడేది ఎవరన్నదే ఇప్పుడే బయటకొస్తుందన్నారు. పార్టీలో మంచి గుర్తింపు పొందేందుకు ఇదే మంచి అవకాశమని పేర్కొన్నారు. కార్యకర్తల విషయంలో గతంలో మాదిరిగా ఉండదని.. ఈసారి పెద్దపీట వేస్తామని తెలిపారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు రేషన్ కార్డులను ఇందిరమ్మ ఇల్లు

-రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జీ మంత్రి గడ్డం వివేక్



సిద్దిపేట జూలై 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులను ఇందిరమ్మ ఇళ్లను పేదలకు ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జీ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. సిద్దిపేట అర్బన్, రూరల్ మండలాలకు దాదాపు 10 వేల రేషన్ కార్డులు అందిస్తున్నామని వెల్లడించారు. సిద్దిపేట పట్టణంలోని కొండా మల్లయ్య గార్డెన్స్ లో సిద్దిపేట అర్బన్ మండలం, సిద్దిపేట రూరల్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగించారు.జిల్లా వ్యాప్తంగా పాత రేషన్ కార్డుల్లో లబ్ధిదారుల చేర్పులు, కొత్త కార్డులు కలిపి 52 వేల మందికి అదనంగా లబ్ధి చేకూరుతుందని వివరించారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఎలా సేవ చేయాలనే అలోచించి ప్రజా ఉపయోగ కార్యక్రమాలను ప్రవేశపెట్టారని, దానిలో ఒకటి కొత్త రేషన్ కార్డుల పంపిణీ అని తెలియజేశారు. 10 సంవత్సరాలుగా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులకోసం ఎదురు చూస్తున్నారని, గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యంను లబ్ధిదారులు వాడలేదన్నారు. కానీ పేద ప్రజలకు రుచికరమైన పౌష్టికహారం అందించాలినే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి సర్కారు రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టిందని వివేక్ వివరించారు.రాష్ట్రవ్యాప్తంగా 9 వేల కోట్ల రూపాయలను సన్నబియ్యం పథకం అమలు కోసం ఖర్చు చేశామని, రేషన్ కార్డు ద్వారా సన్నబియ్యం మాత్రమే కాకుండా 200 రూపాయలకే ఫ్రీ కరెంట్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, అనేక పథకాలు ఈ కార్డుల ద్వారా అందిస్తామని స్పష్టం చేశారు. ఇంకా సరైన వారికి కొత్త కార్డులు అందిస్తామని, అదనంగా పేర్లను చేర్చుతామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి 8 లక్షల కోట్ల రూపాయల రుణాలు ఉన్నా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆపలేదని వివరించారు. వడ్డీలేని రుణాలు, బ్యాంక్ లింకేజి రుణాలను ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా రాష్ట్రం అని వివేక్ ప్రశంసించారు.మన రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల్ని చూసి ఇతర రాష్టలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, డబ్బుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేద ప్రజలకు ఇవ్వలేదని, 12 ఏళ్ల క్రితం ఇందిరమ్మ ఇళ్ళను ఇచ్చామని, అదేవిధంగా పెద్ద ప్రజలకు సొంత ఇంటి కలను నెరవేరుస్తూ మళ్లీ ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని తెలియజేశారు. సిద్దిపేట నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, జిల్లాకు మొత్తం 10 వేల ఇండ్లకు పైగా మంజూరు చేశామన్నారు. మంత్రివర్గ సమావేశంలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంతో పాటు ఇండ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు నిర్మించేందుకు ప్రభుత్వం చర్య తీసుకుందని, సిద్దిపేట అభివృద్ధి కోసం అవసరమైన నిధులు తీసుకొస్తానని, అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వానిదని, జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని వివేక్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి, ఎస్సి ఎస్టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా ఇన్చార్జి కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగర్వాల్, సిద్దిపేట ఆర్ డిఒ సదానందం, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మేఘాలయాలో నాలుగు వేల టన్నుల బొగ్గు అదృశ్యమైంది

- రాష్ట్ర సర్కారుపై హైకోర్టు సీరియస్

షిల్లాంగ్ జూలై 29 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: మేఘాలయాలో సుమారు నాలుగు వేల టన్నుల బొగ్గు అదృశ్యమైంది ఆ నల్ల బంగారం మాయం కావడం పట్ల రాష్ట్ర సర్కారుపై హైకోర్టు సీరియస్ అయ్యింది. బొగ్గు ఎక్కడికెళ్లిందో చెప్పాలని కోర్టు నిలదీసింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రానికి చెందిన ఎక్సైజ్ శాఖ మంత్రి కిర్మెన్ షిల్లా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బహుశా వర్షాలు, వరదల వల్ల ఆ బొగ్గు కొట్టుకుపోయి ఉంటుందని ఆయన అన్నారు. జోరు వానల వల్ల బొగ్గు మాయమై ఉంటుందన్నారు. రాజాజు, డెంగన్గాన్ గ్రామాల్లో ఉన్న బొగ్గు నిల్వల నుంచి సుమారు 4 వేల టన్నుల బొగ్గు కనిపించకుండాపోయింది. ఆ కేసులో అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. బొగ్గు మాయం గురించి అడిగిన సమయంలో మంత్రి మాట్లా డుతూ.. మేఘాలయాలో అత్యధిక వర్షపాతం కురుస్తుందని, మీకు ఈ విషయం తెలియదని, ఆ వానల వల్ల బొగ్గు కొట్టుకుపోయే ఛాన్సు ఉందని అన్నారు. బొగ్గు ఎలా అదృశ్యమైందో చెప్పడం తన ఉద్దేశం కాదు అని, సహజ పద్ధతిలో ఆ బొగ్గు మాయమైందా లేక అక్రమ విధానాల వల్ల అది పోయిందా అన్న విషయాన్ని తేల్చలేకపోతున్నట్లు ఆయన చెప్పారు. మేఘాలయాలో 2014 నుంచి బొగ్గు మైనింగ్ను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆపేసింది. పర్యావరణ కారణాలు, అసురక్షిత పద్ధతుల వల్ల బొగ్గు తొవ్వకాలను నిలిపివేశా రు.మేఘాలయాలో అక్రమ రీతిలో మైనింగ్ జరుగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయినా ఈ ఏడాది ఆరంభంలో ఈస్ట్ జైంతియా కొండల్లో బొగ్గు మైనింగ్ను ప్రారంభించారు. ఒకవేళ బొగ్గు మాయమైనా.. అది బ్రతకడం కోసమైతే అక్రమంగా జరిగి ఉంటుందేమో అని, లేదంటే ఆ బొగ్గును ఎవరు తీసుకెళ్తారని మంత్రి అన్నారు.

# హైదరాబాద్ శివారులో భూముల వేలానికి రేవంత్ సర్కార్ సన్నాహాలు

-రాయదుర్గంలో ఎకరం భూమి ధర 104.74 కోట్లుగా నిర్ధారించిన ఁఉఏఏఅ

– ఆగస్టు 8వ తేదీ వరకు టెండర్ దాఖలుకు గడువు

హైదరాబాద్, జులై 29 జూలై 29 (ఎక్స్ప్రెస్ న్యూస్);: హైదరాబాద్ శివారులో భూముల వేలానికి రేవంత్ సర్కార్ సన్నాహాలు చేస్తోంది. TGIIC ద్వారా 66ఎకరాలు విక్రయానికి ప్రతిపాదనలను అధికారులు సిద్ధం చేశారు. రాయదుర్గంలో 4ప్లాట్లు, ఉస్మాన్సాగర్లో 46 ఎకరాలు, 13 ప్లాట్లు వేలం వేయాలని తెలంగాణ సర్కార్ నిర్ణయం తీసుకుంది .ఆగస్టు 8వ తేదీ వరకు టెండర్ దాఖలుకు గడువు ఇచ్చింది. అదే రోజు ఁఉఏఏఅలో టెక్నికల్ ప్రజెంటేషన్తో ఆగస్టు 12న టెండర్ అవార్డ్ చేయనుంది. రాయదుర్గంలోని 15ం/2 ప్లాట్కు మార్కెట్ ధర రూ.71.60కోట్లుగా నిర్ణయించింది. అలాగే రాయదుర్గంలో మొత్తం 7.67 ఎకరాల భూమి వేలం వేయనుంది. రాయదుర్గంలో ఎకరం భూమి ధర 104. 74 కోట్లుగా TGIIC నిర్ధారించింది.గతంలో కోకాపేట భూముల వేలంతో కోట్లపేటగా మారింది. భూముల వేలంలో ఎకరం రూ.100.75 కోట్ల రికార్డు ధర పలికింది. 2022లో కోకాపేటలో జరిగిన భూముల వేలంలో అత్యధికంగా ఎకరం రూ.60.20 కోట్లకు దక్కించుకున్న రాజపుష్ప రియల్టీ సంస్థ.. 2023లో ఎకరం రూ.100 కోట్లు పెట్టి కొనుగోలు చేసేందుకు ముందుకొచ్చింది. ఎకరాకు రూ.35 కోట్లు కనీస ధరను హెచ్ఎండీఏ అధికారులు నిర్ణయించగా.. అధికారుల అంచనాలకు మించి సగటున ఎకరం ధర రూ.73.23 కోట్లు పలికింది. అయితే ఖజానాలో డబ్బు లోటు ఉన్నప్పుడు ప్రభుత్వాలు భూములను వేలం వేస్తాయన్న సంగతి తెలిసిందే.

# బీసీ రిజర్వేషన్ల కోసం రంగంలోకి బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు

హైదరాబాద్ జూలై 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట పట్టనుంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది.

ఈ క్రమంలో కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్లోని బీసీ నేతలతో కలసి ఢిల్లీలో రాష్ట్రపతిని కలవడానికి నయా ప్లాన్ చేశారు. ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్ చేసింది. కరీంనగర్ సభ వేదికగా బీసీ రిజర్వేషన్లకు తాము అనుకూలంగా ఉన్నామనే స్పష్టమైన ప్రకటన ఇవ్వాడానికి బీఆర్ఎస్ హై కమాండ్ ఓ కార్యాచరణ రూపొందించింది. ఈ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొననున్నారు.

బీసీ రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్, బీజేపీ నేతల వైఖరిని కేటీఆర్ ప్రశ్నించనున్నారు.కాగా, బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించింది. తెలంగాణ భవన్లో ఇవాళ(మంగళవారం జులై 29) బీఆర్ఎస్ బీసీ నాయకుల సమావేశం జరిగింది. కాంగ్రెస్కు పోటీగా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఆగస్ 8వ తేదీన కరీంనగర్లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడనికి ప్లాన్ చేసింది. ఈ క్రమంలో తెలంగాణ భవన్లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లుపై కాంగ్రెస్, బీజేపీలు కలసి డ్రామాలాడుతున్నాయని ఆరోపించారు. ఈ నెపాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టి కాంగ్రెస్ తప్పుకుంటోందని మండిపడ్డారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. మిగిలిన మూడు మంత్రి పదవులను బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఢిల్లీలో డ్రామాలు ఆపాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు.

# సివిల్ సప్లై స్కాంలో వీరు ప్రధాన పాత్రధారులు..

–వెల్లడించిన పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్ జూలై 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );సివిల్ సప్లై స్కాంలో వీరు ప్రపధాన పాత్రధారులు.. వెల్లడించిన పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి తెలంగాణ సివిల్ సప్లైస్ స్కాంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని మాజీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ధాన్యం కొనుగోలు టెండర్లలో మొదటి నుంచి అవకతవకలు జరిగాయని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ప్రభుత్వ ఖజానాల్లోకి రావాల్సిన డబ్బులు ప్రైవేటు వ్యక్తుల ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. తెలంగాణ సివిల్ సప్లైస్ స్కాంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని మాజీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. ఈ కుంభకోణంలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డినే ప్రధాన పాత్రధారులు అని అన్నారు. పౌరసరఫరాల శాఖలో కుంభకోణంపై ఈడీకి ఫిర్యాదు చేసిన అనంతరం హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ నాయకులు గంగుల కమలాకర్, పెద్దిరెడ్డి సుదర్శన్ మీడియాతో మాట్లాడారు.

# ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఏ పార్టీ అయినా స్వాగతించాల్సిందే

– మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి

హైదరాబాద్ జూలై 29 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఏ పార్టీ అయినా స్వాగతించాల్సిందేనని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. పథకాల విషయంలో విమర్శలు చేసుకుంటూ పోతే అర్హులైన పేద, బడుగు వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆమె వ్యాఖ్యానించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను సోమవారం బడంగ్పేట్లోని ప్రజాభవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డితో కలిసి ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రేషన్ కార్డులు మంజూరు చేయలేదనడం అవాస్తవమని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉన్నదని, బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే దాదాపు 90వేల కొత్త రేషన్కార్డులను మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఇక ముందు సైతం రేషన్కార్డుల జారీ ప్రక్రియను కొనసాగించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. గతంలో వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో అమలైన ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను బీఆర్ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ అలాగే కొనసాగించారని సబిత గుర్తు చేశారు.టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సదరు రెండు పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్షాపుల్లో ఇచ్చిన దొడ్డు బియ్యం దళారుల చేతుల్లోకి వెళ్తే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో ప్రతి గింజా లబ్ధిదారుడి ఇంట్లోకే వెళ్తున్నదని ఆయన అన్నారు. కార్యక్రమంలో బడంగ్పేట్ మునిసిపల్ కమిషనర్ పి.సరస్వతి, బాలాపూర్ డిప్యూటీ తహసీల్దార్ మణిపాల్రెడ్డి, ఆర్ఐ ప్రశాంతి, భాగ్యనగర్ రైతు సహకార సంఘం చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

26:



# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల, జులై 29:(నేటినిజం ప్రతినిధి): బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఇటీవల పలువురు మృతి చెందిన కుటుంబాలను మంగళవారం పరామర్శించారు. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఎం.ఏ అంజత్ పాషా అన్నయ్య ఎం.ఏ. రహ్మత్ మృతి చెందగా అలాగే భగవంత రావు నగర్ లో అకస్మాత్తుగా మరణించిన పబ్బ అఖిల(30) కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆయన వెంట ఎస్కే.పర్వేజ్, ఉ వ ం ం , ం ఎ, షాహేద్,బియాబాని,అసద్, పెద్ది రాజు,పరశురామ్,సాయి, విజయ్ యాదవ్, తదితరులు ఉన్నారు.

# లింగంపల్లిలో నాగుల పంచమి వేడుకలు



రాజన్న సిరిసిల్ల, జులై 29:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామంలో నాగల చవితి సందర్భంగా గ్రామంలోని నాగదేవత ఆలయంలో పూజలు నిర్వహించి, హనుమాన్ దేవాలయం వద్ద ఉన్న పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించి నాగపంచమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయత పూర్వమే లేచి ఇంటిని అలంకరించి మహిళలు తలంటూ స్నానాలు ఆచరించి, ఇంట్లో పూజ ది కార్యక్రమాలు పూర్తిచేసుకుని మహిళలంతా కలిసి పుట్టల వద్ద చేరుకొని నాగ పంచమిన మహిళలు పుట్టలో పాలు పోసి మా కుటుంబాలను చల్లగా చూడాలని నాగదేవత వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించిన సుమన్ చక్రవర్తి

**- శిక్షణా తరగతుల ద్వారా మహిళల్లో ఆత్మస్థైర్యం,వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుంది**



ఖమ్మం, జూలై 29 (నేటినిజం ప్రతినిధి) :ఖమ్మం నగరంలోని విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నందు సమర్ధానం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగు ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ టూరిజం శాఖ ఖమ్మం జిల్లా అధికారి సుమన్ చక్రవర్తి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సుమన్ చక్రవర్తి మాటాడుతూ...మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఇలాంటి శిక్షణ తరగతుల వల్ల ఆత్మస్థైర్యం పెరుగుతుందని సూచించారు. శిక్షణ అనంతరం ఏదైనా చిన్న కంపెనీలో పని చేసినట్లయితే తద్వారా అనుభవాన్ని గడించవచ్చు అన్నారు. సమాజంలో మహిళలు అభివృద్ధి చెందేందుకు ఇలాంటి శిక్షణ తరగతులు దోహద పడతాయన్నారు,ఈ సందర్భంగా సమర్ధనం ట్రస్టు నిర్వాహకులను అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్,మెటీరియల్,నోట్ బుక్స్ అందించారు. ఈ కార్యక్రమంలో విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్స్ కోడిరెక్క ఉమా శంకర్,మేనేజర్ ఆవులూరి సౌమ్య, ట్రైనర్ కల్లెపు అఖిల,ఇంగ్లీష్ అధ్యాపకులు సతీష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మహాలయ పక్ష ప్రత్యేక సప్త మోక్ష క్షేత్ర యాత్ర రైలు




హైదరాబాద్, జులై 29 పవిత్ర క్షేత్ర దర్శనాలే లక్ష్యంగా ఆధ్యాత్మిక యాత్రకు శ్రీకారం చుట్టామని ఇండియన్ రైల్వేస్ సౌత్ స్టార్ రైల్ ఉ టూర్ టైమ్స్ డైరెక్టర్ విఘ్నేష్ జీ తెలిపారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాలయ పక్ష ప్రత్యేక సప్త మోక్ష క్షేత్ర యాత్ర సెప్టెంబర్ 9వ తేదీన ప్రారంభం అవుతుందన్నారు. గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, గుంటూరు, మిర్యాలగూడ, నల్గొండ, హైదరాబాద్, కాజీపేట స్టేషన్లలో యాత్రికులు రైలు ఎక్కే వీలుందన్నారు. ఈ యాత్ర పదిహేను రోజులు జరగనుందన్నారు. ఇండియన్ రైల్వేస్, భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు, సౌత్ స్టార్ రైలు, భారత ప్రభుత్వ పర్యాటక మంత్రిత్వ శాఖ గుర్తింపు పొందిన అగ్రశ్రేణి టూరిస్ట్ రైలు ఆపరేటర్ 'టూర్ టైమ్స్' ఈ యాత్రకు నడుం బిగించిందన్నారు. ఈ యాత్రలో ఉజ్జయిని, ఓంకారేశ్వర్, ద్వారకా, సిద్ధపూర్, మధుర, అయోధ్య, ప్రయాగ్ రాజ్, వారణాసి, గయ వంటి పవిత్ర పుణ్యక్షేత్రాలను కవర్ చేయనున్నామని చెప్పారు. గతంలో ఇండియన్ రైల్వేస్ టూర్ టైమ్స్ ప్యాకేజీకు విశేష స్పందన లభించిందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి 650 మంది యాత్రికులతో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.

ఈ సందర్భంగా టూర్ టైమ్స్ జనరల్ మేనేజర్ సంతోష్ మాట్లాడుతూ ప్రాచీన గ్రంథాలు, పురాణాల ప్రకారం ఈ యాత్రలో ఉన్న క్షేత్రాలు ఎంతో పేరుగాంచాయన్నారు. ఇవి మానవ శరీరంలోని వివిధ శక్తి కేంద్రాలను సూచిస్తాయని చెప్పారు. అవి.. అయోధ్య (మనస్సు), మధుర (హృదయం), కాశీ (సహస్రార చక్రం), ఉజ్జయిని (నాభి), ద్వారకా (పాదాలు), గయ (పితృ మోక్ష స్థలం), మాతృ గయ (మాతృ మోక్ష స్థలం) అన్నారు. ఈ ప్రత్యేక టూరిస్ట్ రైలు యాత్రికులకు పలు అనుభవాలు అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ రైలులో లోపల, బయట దక్షిణ భారత భోజనం అందుబాటులో ఉంటుందన్నారు. లగేజ్ భారం ఉండదన్నారు. దర్శనానికి అవసరమైన బ్యాగ్ మాత్రమే మోయాల్సి ఉంటుందని చెప్పారు. ఈ ప్యాకేజీపై ఇండియన్ రైల్వే 33 శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. థర్డ్ ఏసీ (కంఫర్ట్) రూ.45,750, సెకండ్ ఏసీ (డీలక్స్) రూ.54,100, ఫస్ట్ ఏసీ (లగ్జరీ) రూ.69,500 అన్నారు. ఈ యాత్ర టికెట్లను ఫోన్ 93550 21516 కాల్ చేసి బుక్ చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్ బుకింగ్ కోసం www.tourtimes.in సందర్శించవచ్చన్నారు. ఈ సమావేశంలో టూర్ టైమ్స్ మేనేజర్ యాకేశ్ పాల్గొన్నారు

# చేనేత కార్మికులకు సబ్సిడీల పంపిణీకి కేంద్రం తీసుకున్న చర్యలేంటి..?

**- పెండింగ్ లో ఉన్న వాటి వివరాలేంటి..?**
**- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**
**- సమాధానమిచ్చిన కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్**

ఖమ్మం, జూలై 29 (నేటినిజం ప్రతినిధి) : జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్ హెచ్ డీపీ)ద్వారా చేనేత కార్మికులకు సబ్సిడీలను సకాలంలో పంపిణీ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టిందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా మంగళవారం ఈ అంశాన్ని ప్రస్తావించారు. జిల్లాల వారీగా పెండింగ్, ప్రయోజనం పొందిన కార్మికుల వివరాలు తెలపవాల్సిందిగా కోరారు. కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. జాతీయ చేనేత అభివృద్ధి(ఎన్ హెచ్ డీపీ)కార్యక్రమంలో భాగంగా చేనేత కార్మికులు, అర్హత కలిగిన ఏజెన్సీలకు రెండు విడతలుగా నిధులు విడుదల చేస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ఇందుకోసం రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు సకాలంలో అందాల్సి ఉంటుందని చెప్పారు. 2019-20 నివేదిక ప్రకారం దేశంలో 35.22 లక్షల మంది హ్యాండ్లూమ్ (చేనేతఅనుబంధ )కార్మికులు ఉన్నట్లు కేంద్ర జౌళి శాఖ మంత్రి తెలిపారు.గతంలో నమోదు చేసుకున్న కార్మికులకు సంబంధించి పెహచాన్, ఈ- పెహచాన్ కార్డులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి 28 నుంచి ప్రారంభించిన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా మరో 15,000 మందికి ఈ-పెహచాన్ కార్డులకు ఆమోదం లభించినట్లు చెప్పారు. 2011-22 నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ముద్ర రుణం, బీమా, వెల్ఫేర్ మొదలైన వాటి ద్వారా మొత్తం 6.27 లక్షల మంది చేనేత కార్మికులు ప్రయోజనం పొందినట్లు తెలిపారు. నిధుల విడుదలకు సంబంధించి చేనేత, జౌళి రాష్ట్ర కమిషనర్ లేదా డైరెక్టర్ అధ్యక్షతన రాష్ట్రస్థాయి ప్రాజెక్టు కమిటీ(ఎస్ఎల్ పీసీ), డబ్ల్యూ ఎల్పీ ఆధ్వర్యంలో స్థానిక కమిటీ పర్యవేక్షిస్తుందని వివరించారు.

# డెబిట్ కార్డు తరహాలో డిజిటల్ రేషన్ కార్డులు.. ఆగస్టు 25 నుంచి పంపిణీ చేస్తామన్న ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి, జులై 29: ఏపీలో కొత్త రేషన్ కార్డులపై ఆ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆగస్టు 25వ తేదీ నుంచి 31 వరకు రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అక్రమాలకు ఆస్కారం లేకుండా క్యూఆర్ కోడ్‌లతో డిజిటల్ రేషన్ కార్డులు ఇస్తున్నామని పేర్కొన్నారు.

కొత్త రేషన్‌కార్డులపై రాజకీయ నేతల ఫొటోలు ఉండవని నాదెండ్ల మనోహర్ తెలిపారు. డెబిట్ కార్డు తరహాలో ఈ కార్డులు ఉంటాయని పేర్కొన్నారు. కొత్తగా 9 లక్షల మందికిపైగా అర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 29,796 రేషన్ షాపుల్లో ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. 25 నుంచి 30వ తేదీ వరకు వృద్ధులకు రేషన్ డోర్ డెలివరీ చేయనున్నట్లు చెప్పారు. ఐదేళ్లలోపు, 80 ఏళ్లు దాటిన వారికి ఈకేవైసీ అవసరం లేదని స్పష్టం చేశారు.

# పొగాకు వల్ల కలిగే నష్టాలపై బెతానీ అకాడమీ అవగాహన ర్యాలీ




హైదరాబాద్, జులై 29 పొగాకు వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించేందుకు హైదరాబాద్ ఓల్డ్ ఆల్వాల్‌లోని బెతానీ అకాడమీ స్కూల్ ముందుకొచ్చింది. 'ఏ టొబాకో ఫ్రీ జనరేషన్' థీమ్‌తో విద్యార్థులతో అవగాహన ర్యాలీని నిర్వహించింది. ఈ ర్యాలీ బెతానీ అకాడమీ స్కూల్ నుంచి మొదలై హై టెన్షన్ రోడ్డు, ఇందిరా గాంధీ విగ్రహం, అంబేద్కర్ గాంధీ విగ్రహం, సెలెక్ట్ థియేటర్, బొల్లారం రోడ్డు సూర్య నగర్ కాలనీ బస్టాప్ నుంచి తిరిగి బెతానీ అకాడమీ స్కూల్ వరకు సాగింది. దాదాపు ఐదు కిలోమీటర్ల దూరాన్ని మూడు గంటల సమయంలో జరిగిన ఈ ర్యాలీ చిన్నారుల నినాదాలు, ఆలోచింపజేసే బుర్రకథలతో, జాగృతి కలిగించే పద్యలహరులతో, వీధి నాటకాలతో జనాలందర్నీ ఆకట్టుకున్నాయి.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లీనా వారణాసి మాట్లాడుతూ.. ఇంత మంచి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టడం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. తమ చైర్మన్ వనజ ఆల్వాల్ గారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ర్యాలీ రూపంగా నిర్వహించామని తెలిపారు. ధూమపానం, పొగాకు మానవ మనుగడను హరిస్తున్నాయని, పసిపిల్లలు కూడా దీనికి బానిసలు అవుతున్నారని అన్నారు. ధూమపానం వల్ల కలిగే నష్టాలు తెలియకుంటే రాబోయే భావితరాల భవిష్యత్తు శూన్యంగా మారుతుందని తెలిపారు. ధూమపానం లేని నవ సమాజాన్ని నిర్మించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వం ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు.

# ఏపీలో ప్రస్తుత పులుల సంఖ్య ఎంతంటే...

అమరావతి, జులై 29: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వన్యప్రాణుల సంరక్షణలో చరిత్రాత్మక విజయాన్ని సాధించిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ ప్రాంతంలో మొత్తం 87 పులులు, వాటిలో పిల్ల పులులు కూడా ఉన్నాయని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పర్యావరణ పరిరక్షణ చర్యలు ఫలిస్తున్నాయనడానికి ఇది ప్రత్యక్ష నిదర్శనమని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఇవాళ 87 పులులు ఉండటం ప్రజల భాగస్వామ్యంతో, అటవీశాఖ సిబ్బంది అంకితభావంతో సాధ్యమైంది. ఈ విజయం ప్రధాని నరేంద్ర మోదీ దృష్టి, కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ గారి మార్గదర్శనం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రగతిశీల నాయకత్వం వల్లనే సాధ్యమైందని పేర్కొన్నారు.

అటవీశాఖ సిబ్బంది, ఫ్రంట్‌లైన్ వర్కర్లు, స్వచ్ఛంద సంస్థలు పులుల సంరక్షణ కోసం చేసిన కృషిని ఆయన ప్రశంసించారు. పులుల సంఖ్య పెరగడం ద్వారా పర్యావరణ వ్యవస్థకు సమతుల్యత కలుగుతోందని, ఇది గ్రామీణ జీవన విధానానికి, ప్రకృతి పునరుత్థానానికి తోడ్పడుతుందని తెలిపారు.

# సినారే సాహిత్యం ముందు తరాలకు ఆదర్శం

**- బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి**

**-తెలంగాణ సాహితీ శిఖరం సినారె జయంతి వేడుకలు**



రాజన్న సిరిసిల్ల, జులై 29:(నేటినిజం ప్రతినిధి): సినారే సాహిత్యం ముందు తరాలకు ఆదర్శమని బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. తెలుగు భాషా ఔన్నత్యాన్ని విశ్వంభరతో విశ్వవ్యాప్తం చేసిన సాహితీవేత్త,తెలుగు భాషా వికాసానికి విశేష కృషి చేసిన ఆదర్శమూర్తి,తెలంగాణ జాతికి గర్వకారణం,తెలుగు కవిత్వానికి కీర్తితోరణం కవి, రచయిత, విద్యావేత్త, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, తెలుగు సాహితీ దిగ్గజం స్వర్గీయ సింగిరెడ్డి నారాయణరెడ్డి జయంతి సందర్భంగా వేములవాడ అర్బన్ మండలం కమాన్ వద్దగల అఖిల భారత రెడ్డి సంఘం భవనంలో ప్రతిష్టించిన సినారె విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ సినారె సాహిత్యం ముందు తరాలకు ఆదర్శమని, నాడు సినీ గీతాలతో ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన మధుర గీతాల రచయిత సీనారే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రెడ్డి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల నాగిరెడ్డి, వేములవాడ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, అఖిల భారత రెడ్డి సంఘం వేములవాడ కన్వీనర్ వెంకట్ రెడ్డి, విశ్వ హిందూ పరిషత్ నాయకులు రాధాకృష్ణ రెడ్డి, బీజేపీ నాయకులు ఏరెడ్డి రాజిరెడ్డి, జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, తీపిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే జారె

**- అత్యవసర సర్జరీ కోసం 80 వేల రూ ఎల్ఓసి మంజూరు**

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 29 (నేటినిజం ప్రతినిధి) :అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ ను సందర్శించి దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన పాలడుగుల శిరోమణికి అత్యవసర శస్త్రచికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్‌లో ఉచిత వైద్యం పొందేలా చర్యలు చేపట్టడం జరిగింది. దీనిలో భాగంగా 80వేల విలువైన ఎల్ఓసి చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం అదే ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న చంద్రుగొండ మండల కేంద్రానికి చెందిన కుక్కముడి కౌసల్య, తిప్ప నపల్లి గ్రామానికి చెందిన రాజబోయిన అలివేలు ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు, మెరుగైన వైద్యం అందజేయాలని సంబంధిత డాక్టర్లకు సూచించారు.

# విశాఖలో పార్టనర్‌షిప్ సమ్మిట్..

అమరావతి, జులై 29:రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమలు ఆకర్షించేందుకు కూటమి ప్రభుత్వం భారీ చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ లక్ష్యంతో విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో 'పార్టనర్‌షిప్ సమ్మిట్' నిర్వహించనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్ల కోసం ప్రభుత్వం పలు కమిటీలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సమ్మిట్‌కు ఆరుగురు మంత్రులతో కూడిన హైపవర్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి మంత్రివర్గంలోని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. కమిటీలో మంత్రులు టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, నారాయణ, కొండపల్లి శ్రీనివాస్ సభ్యులుగా ఉండనున్నారు.

ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. సమ్మిట్ నిర్వహణకు సంబంధించి వేదిక ఏర్పాట్లు, వసతులు, పర్యాటక మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించేందుకు మరో 9 వర్కింగ్ కమిటీలను కూడా ఏర్పాటు చేశారు.

ఈ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారులను ఆకర్షించి, పారిశ్రామిక వృద్ధికి బలమైన వేదిక ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# భక్తులతో మర్యాదగా నడుచుకోండి.. శ్రీశైలం జీపు, ఆటో డ్రైవర్లకు సీఐ కీలక సూచనలు

శ్రీశైలం, జూలై 29: శ్రీశైలం క్షేత్రానికి వచ్చే భక్తులతో మర్యాదగా నడుచుకోవాలని సీఐ ప్రసాదరావు సూచించారు. యాత్రికుల నుంచి అదనపు చార్జీలు వసూలు చేయకూడదన్నారు. శ్రీశైలంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని జీప్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, యజమానులు సీఐ జి.ప్రసాదరావు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి శ్రీశైలం ఆలయ ఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఐ ప్రసాదరావు మాట్లాడుతూ.. డ్రైవర్ల దగ్గర వాహనాల ఖీఅ, డ్రైవింగ్ లైసెన్స్, బీమా, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, కాలుష్య ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. యాత్రికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, తాగి వాహనాలు నడపకూడదని సూచించారు. ఓవర్ స్పీడ్ ఎక్కించరాదని.. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వాడకూడదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపేవారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. యాత్రికుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేయవద్దని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా వాహన బీమా ప్రాముఖ్యతను సీఐ ప్రసాదరావు వివరించారు. అన్ని రికార్డులు సక్రమంగా ఉన్న వాహనదారులకు పోలీస్ నంబర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆటో డ్రైవర్లు, యజమానుల డేటా బేస్ మెయింటైన్ చేస్తామని పేర్కొన్నారు.

శ్రీశైల ఆలయ ఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జ్యోతిర్లింగం, శక్తిపీఠంగా ప్రసిద్ధిగాంచిన శ్రీశైలం క్షేత్రానికి దేశ నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారని తెలిపారు. వారితో మర్యాదగా నడుచుకోవాలని సూచించారు. దేవస్థానం ప్రతిష్టను దెబ్బతీసే విధంగా అసత్యాలను ఎవరైనా సోషల్‌మీడియాలో ప్రచారం తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా దేవస్థానం పరంగా క్రిమినల్ కేసుల్లో ఇన్వాల్వ్ అయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్మితే కఠిన చర్యలు : వ్యవసాయ అధికారి స్వరూపారాణి

రాయపోల్, జులై 29 : రైతులకు ఉపయోగపడే ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని.. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూపారాణి హెచ్చరించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా రాయపోల్

మండల కేంద్రంలోని ఆగ్రోస్ కేంద్రాలు, ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అలాగే అంకిరెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రాజ రాజేశ్వర ట్రేడర్స్, ఆగ్రో రైతు సేవా కేంద్రాలు, శ్రీ యాదాద్రి ట్రేడర్స్, మహిళ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ, అనాజీపూర్‌లోని షాపులను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతీ షాపులోని యూరియా నిల్వలను, కొనుగోలు పక్రియను, యూరియా స్టాక్ వివరాలను పరిశీలించారు. అదే విధంగా బిల్లు బుక్, స్టాక్ రిజిస్టర్లను , ధరల పట్టికలను పరిశీలించారు. ప్రతి రైతుకు అన్ని వివరాలతో కూడిన బిల్లును ఖచ్చితంగా ఇవ్వాలని ఫర్టిలైజర్ వ్యాపారులకు ఆదేశించారు. అదే విధంగా ఎరువులు, పురుగు మందులను ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మినా ఎరువుల, పురుగు మందుల చట్టం ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు.

యూరియాను బ్లాక్ మార్కెట్‌లో అమ్మినా.. అధిక ధరలకు అమ్మినా ఎరువుల చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని డీలర్స్‌ను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారితోపాటు మండల వ్యవసాయ అధికారి ఆర్ నరేశ్ పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.